# మూల్యాంకనం

## నిరంతర సమగ్ర మూల్యాంకనం

1. పాఠ్యప్రణాళికలో నిర్దేశించిన లక్ష్యాలు ఎంతవరకు విజయవంతమయ్యాయో తెలుసుకోవడానికి ఉపయోగపడేది?

జ. మూల్యాంకనం

2. మూల్యాంకనం అంటే?

జ. పరిమాణాత్మక గుణాత్మకం

3. మాపనం చేసే సమాచారాన్ని సేకరించే విధానాన్ని బట్టి మూల్యాంకన సాధనాలని ఎన్ని రకాలు?

జ. మూడు రకాలు

4. సాధన, భావన, అభ్యసనం పట్ల అభిరుచి, అభ్యసనానికి సిద్ధపడడం, అభ్యసనానికి అవకాశం అనే మూడు అంశాల సమ్మేళనం అని ఎవరు పేర్కొన్నారు?

జ. డెన్నిస్ బేరన్, హెరాల్డ్, డబ్ల్యూ బెనార్టె

5. సముపార్జించిన జ్ఞానాన్ని సాధన పరీక్షల ద్వారా అంచనావేయవచ్చని అన్నది?

జ. ఎన్.ఎం. డేనీ

6. బోధనా లక్ష్యాలను దృష్టిలో ఉంచుకొని క్రమపద్ధతిలో స్థానిక, జిల్లా, జాతీయ ప్రమాణాలను పరిగణనలోకి తీసుకొని నిర్మించే పరీక్షలు?

జ. ప్రామాణిక పరీక్షలు

7. ఉపాధ్యాయ నిర్మిత సాధన పరీక్షల్లో పురాతనమైన పరీక్షలు?

జ. మౌఖిక పరీక్షలు

8. మౌఖిక పరీక్షల వల్ల పరీక్షల కాఠిన్యస్థాయి స్వల్పంగా పెరిగింది అని పేర్కొన్నవారు?

జ. సిమ్స్, నాక్స్

9. వ్యాసరూప ప్రశ్నలకు మరో పేరు?

జ. స్వేచ్ఛాయుత ప్రతిస్పందన ప్రశ్నలు

SAKSHI

10. ప్రశ్నల్లో విద్యార్థి సృజనాత్మకత, భావ వ్యక్తీకరణలను తెలుసుకునే అవకాశం ఎక్కువ?

జ. వ్యాసరూప ప్రశ్నలు

11. వివిధ వ్యక్తులు వివిధ సమయాల్లో తమ నిర్ణయాల్లో భిన్నత్వాన్ని చూపినట్టే ఒకే వ్యక్తి వివిధ సన్నివేశాల్లోనూ భిన్నత్వాన్ని చూపుతారని నిర్ధారించింది?

జ. ఎల్స్

12. ఓ అంశం ఇతర అంశాల గణనపై ప్రభావాన్ని చూపిస్తే దాన్ని ఏమని పిలుస్తారు?

జ. హాలో ప్రభావం

13. భావాన్ని శబ్ద రూపంలో వ్యక్తం చేయడం లాంటి గుణాత్మకాంశాన్ని ఏ ప్రశ్నల ద్వారా మూల్యాంకనం చేస్తారు?

జ. వ్యాసరూప ప్రశ్నలు

14. నిర్దిష్ట సమాచారం గ్రహించడానికి ఎటువంటి ప్రశ్నలను తయారుచేస్తారు?

జ. సంక్షిప్త సమాధాన ప్రశ్నలు

15. విద్యార్థుల అవగాహన, అనువర్తన సామర్థ్యాలను పరీక్షించడానికి ఉపయోగపడే ప్రశ్నలు ?

జ. సంక్షిప్త సమాధాన ప్రశ్నలు

16. ఏ రకం పరీక్షలు బోధనా లక్ష్యాలను పరీక్షిస్తాయి?

జ. సంక్షిప్త సమాధాన ప్రశ్నలు

17. విద్యార్థుల్లోని జ్ఞాపకశక్తిని పరీక్షించే పరీక్షలు?

జ. లక్ష్యాత్మక ప్రశ్నలు

18. ఏ పరీక్షాంశాల ద్వారా సూత్రాలు, భావనలు, నిర్వచనాలు, సిద్ధాంతాలు పరీక్షించడం సులభం?

జ. లఘు సమాధాన పరీక్షలు

19. బహుళైచ్ఛికసమాధాన ప్రశ్నల్లో ఉహించడానికి అవకాశం ఎక్కువ కాబట్టీ ఊహించే కారక సూత్రం?

జ. $S = R - \frac{W}{N-1}$

20. అ) మొక్కజొన్న ఆ) గోధుమ ఇ) బఠాని ఈ) బార్లి అనే ప్రశ్న ఏ రకానికి చెందింది?

జ. వర్గీకరణ ప్రశ్న

21. ఓ ప్రశ్నలో మూడు అంశాలు వరుసగా ఇచ్చి మొదటి జతలోని అంశాల మధ్య సంబంధం చూసి రెండో జతలోని ఖాళీని పూరించడం జరిగితే అది ఏ రకమైన ప్రశ్నలకు చెందింది?

జ. సాదృశ్య ప్రశ్నలు

22. సాదృశ్య ప్రశ్నకు ఉదాహరణ?

జ. బొద్దింక: ఆర్థ్రోపొడ :: వానపాము: ________

23. ఉపాధ్యాయులకు, అభ్యాసకులకు ఉపయోగకారిగా ఉండేందుకు అందరి సహాయ సహకారాలతో ఓ చోట చేర్చిన నిర్ణీత ప్రశ్నల గ్రంధాలయమే?

జ. ప్రశ్నల నిధి

24. సాధన నికషలను ఉపాధ్యాయుడు రూపొందించేటప్పుడు అనుసరించే సోపానాలు?

జ. 3 1) పరీక్ష పత్రం ప్రణాళిక 2) పరీక్షా పత్రం తయారీ 3) ప్రశ్నా పత్రం మూల్యాంకనం

25. లక్ష్యాత్మక ప్రశ్నలు ఎవరి కృషి వల్ల ఉనికిలోకి వచ్చాయి?

జ. బీఎస్ బ్లూమ్

26. మొదలియార్ కమిషన్ పరీక్షా విధానంలో లక్ష్యాత్మక ప్రశ్నల శాతం ఎంత ఉండాలని సూచించింది?

జ. 15– 40 శాతం

27. ఖాళీలు పూరించే ప్రశ్నలు ఏ లక్ష్యాన్ని సూచిస్తాయి?

జ. జ్ఞానం

28. జతపరుచు ప్రశ్నల్లో ''అవగాహన లక్ష్యాన్ని'' సూచిస్తే అది ఏ స్పష్టీకరణను వివరిస్తుంది?

జ. పరస్పర సంబంధాలు గుర్తించడం

29. విద్యార్థి వ్యాసరూప ప్రశ్నల్లో ఓ ప్రశ్నకు ఎన్ని పదాల్లో సమాధానం రాయవచ్చు?

జ. 400 నుంచి 500 పదాలు

30. ప్రశ్నాపత్రంలో ఏయే అంశాలను పొందుపరిచి బ్లూప్రింట్ తయారు చేస్తారు?

జ. పాఠ్యాంశాలు, లక్ష్యాలు, ప్రశ్నల రకాలు, ప్రశ్నల కఠినత్వం

31. అంశ కాఠిన్యతను తెలుసుకోవడానికి ఉపయోగించే సూత్రం?

జ. $\frac{R_U + R_L}{N}$ (or) $\frac{\text{రెండు ఉపసమూహాల్లో అంశంపై విద్యార్థులు ఇచ్చిన ఒప్పు సమాధానం}}{\text{రెండు ఉపసమూహాల్లోని విద్యార్థుల సంఖ్య}}$

SAKSHI

32. ప్రశ్నపత్ర సమూల చిత్రాన్ని చూపేది?

జ. బ్లూప్రింట్

33. అంశ విచక్షణా విలువ (లేదా) అంశ సప్రమానత సూత్రం ?

జ. $\frac{R_U - R_L}{N/2}$

34. బ్లూప్రింట్‌కు మరో పేరు?

జ. Three dimentional Chart/ త్రిదిశాత్మకం

35. విద్యార్థుల జ్ఞానాన్ని, నైపుణ్యాలను అభివృద్ధి పరచడానికి తోడ్పడేవి?

జ. నియోజనాలు

36. నియోజనాలు ఇవ్వడానికి సూచనలు చేసిన వారు?

జ. ఎల్‌జీ దాస్

37. థారన్‌డైక్ 2వ అభ్యసనా సూత్రంపై ఆధారపడి ఉండేవి?

జ. నియోజనాలు

38. విద్యార్థికి ఇంతకుముందు నేర్చుకున్న విషయాలకు పరిపుష్టిని అందించేవి?

జ. నియోజనాలు

39. 5వ తరగతి విద్యార్థులకు నియోజనాలు ఎంత సమయంలో పూర్తిచేసేవిగా ఉండాలి?

జ. 50 నిమిషాలు

40. నిర్ణీత కాలంలో విద్యార్థులు బడిలోగాని, బయటగాని ఏదైనా సమస్యకు చెందిన విషయాన్ని సేకరించి దాన్ని నమోదు చేసి విశ్లేషించి ఓ నిర్ధారణ చేయడాన్ని ఏమంటారు?

జ. ప్రాజెక్ట్

41. ప్రాజెక్ట్ పనిలోని సోపానాలు ?

జ. 7

42. ప్రాజెక్టు పనిలో విశ్లేషించడం అనేది ఎన్నో సోపానం?

జ. 5వది

43. ప్రాజెక్టు పనిలో 2వ సోపానం

జ. సమాచారాన్ని సేకరించడం

44. 1వ తరగతి విద్యార్థికి ఇచ్చే నియోజనాలు ఎంత సమయంలో పూర్తి చేసేవిగా ఉండాలి?

జ. 10 నిమిషాలు

45. ఈనాటి పాఠశాల పరీక్షల్లో ఎక్కువగా పరిగణనలోకి తీసుకుంటున్న రంగం ?

జ. జ్ఞానాత్మక రంగం

46. విద్యార్థి సృజనాత్మకతను, భాషా సామర్థ్యాన్ని అత్యధికంగా అంచనా వేయడానికి ఉపయోగపడేవి?

జ. వ్యాసరూప ప్రశ్నలు

47. సాధారణంగా ఓ ప్రశ్నపత్రంలోని ప్రశ్నల కఠినత్వ స్థాయి ఏ విధంగా ఉండాలి?

జ. సులువు 25 శాతం, కఠినం 25 శాతం, మధ్యస్థాయి 50 శాతం

48. మూల్యాంకనం అనేది బోధనాభ్యసన ప్రక్రియలో ?

జ. నిరంతరం కొనసాగేట్లుండాలి/ అవిరళ ప్రక్రియ

49. ఏదైనా అంశానికి సంఖ్యాపరమైన విలువను ఆపాదిస్తే దాన్నేమంటారు?

జ. మాపనం

50. మూల్యాంకనం అనేది దేనిని తెలియజేస్తుంది?

జ. మాపన ఫలిత విలువని తెలియజేస్తుంది

51. మాపనం పరిమాణాత్మకంగా ఉంటే మూల్యాంకనం ఎలా ఉంటుంది?

జ. గుణాత్మకంగా ఉంటుంది

52. మూల్యాంకనం అనేది?

జ. ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు కలిసి పనిచేసే ఓ సహకార ప్రక్రియ

53. మూల్యాంకనంలో మొదటిస్థాయి ?

జ. బోధనాలక్ష్యాలను రూపొందించుకోవడం

54. బోధనా పద్ధతుల వినియోగం, బోధనోపకరణాలు, పాఠ్య పథక రచన- కృత్యాలు ఉండే స్థాయి?

జ. అభ్యసనానుభవాలను కల్పించడంలో

55. మూల్యాంకన సోపానాల్లో చివరి స్థాయి ?

జ. ఫలితాలను పరిపుష్టికి వినియోగించడం

SAKSHI

56. మూల్యాంకనాన్ని వివిధ రకాలుగా వర్గీకరించినవారు?

జ. పీడబ్ల్యూ ఎరేసియన్, జీఎఫ్ మాడ్యూస్

57. ఏదైనా ఓ బోధనాభ్యసనా ప్రక్రియ ప్రారంభానికి ముందు చేసే మూల్యాంకనం?

జ. స్థాన నిర్దేశిత/ స్థితి నిర్దేశిత మూల్యాంకనం

58. బోధనాభ్యసనా ప్రక్రియ జరుగుతున్నప్పుడు జరిపే మూల్యాంకనం?

జ. రూపణ మూల్యాంకనం

59. విద్యార్థికి– ఉపాధ్యాయునికి నిరంతరం పరిపుష్టిని అందించడానికి తోడ్పడే మూల్యాంకనం?

జ. రూపణ మూల్యాంకనం/ నియత మూల్యాంకనం

60. విద్యార్థులఅభ్యసనంలో ఎదురయ్యే సమస్యలకుకారణాలు తెలుసుకోవడానికి చేసే మూల్యాంకనం?

జ. లోపనిర్ధారణ లేదా సమస్య నిర్ధారణ మూల్యాంకనం

61. ఓ ప్రక్రియ ఫలితం (లేదా) ఓ విద్యార్థి సాధనపై తుది నిర్ణయం చేయడానికి చేసే మూల్యాంకనం?

జ. సంకలన మూల్యాంకనం

62. కోర్సు పూర్తైన తర్వాత ముందుగా ఏర్పరుచుకున్న లక్ష్యాలు ఎంత వరకు సాధించామో తెలుసుకోవడానికి చేసే మూల్యాంకనం?

జ. సంకలన మూల్యాంకనం

63. సాధనా పరీక్షలు, ప్రజ్ఞాపరీక్షలు, సామర్థ్య పరీక్షలు మూల్యాంకనా సాధనాల్లో దేనికి వర్తిస్తాయి?

జ. పరిమాణాత్మక సాంకేతిక విధానాలు

64. అభిరుచి శోధనలు, నిర్ధారణ మాపనిలు, ప్రక్షేపద్ధతులు వంటివి వేటిని తెలియజేస్తాయి?

జ. గుణాత్మక సాంకేతిక విధానాలు

65. విద్యార్థుల సామర్థ్యాలను తెలుసుకోవడానికి చేసే మూల్యాంకనం ?

జ. స్థితి నిర్ధేశిత మూల్యాంకనం

66. ప్రాక్టికల్ పరీక్షలు, డ్రాయింగ్ పరీక్ష, డ్రైవింగ్ పరీక్షలు వేటికి ఉదాహరణ?

జ. నిష్పాదక పరీక్షలు

67. ఓ నికష ఏ ప్రయోజనాన్ని ఉద్దేశించి తయారు చేశారో ఆ ప్రయోజనాన్ని అవి మాపనం చేస్తే ఆ నికషకు ఉండే లక్షణం ?

జ. ప్రామాణికత (లేదా) సప్రమాణత

68. విద్యార్థి భవిష్యత్‌లో ఏ సబ్జెక్టులను విజయవంతంగా అధ్యయనం చేయగలరో నిర్ణయించడానికి చేసే మూల్యాంకనం?

జ. ప్రాగుక్తిక మూల్యాంకనం

69. విశ్వసనీయత అంటే నిలకడ అని పేర్కొన్నవారు?

జ. రాస్

70. నికషను అనేక పర్యాయాలు విద్యార్థులకు నిర్వహించినా ఒకే ఫలితాలు ఇస్తే ఆ నికష లక్షణం?

జ. విశ్వసనీయత

71. ఒకే వ్యక్తి భిన్న సమయాల్లో, భిన్న వ్యక్తులు అనేక పర్యాయాలు ఆ నికషను సరిదిద్దినప్పుడు వచ్చే ఫలితం ఒకే విధంగా ఉంటే ఆ నికషకున్న లక్షణం?

జ. లక్ష్యాత్మకత/వస్త్వాశ్రయత

72. నికష తయారీలో ఏయే అంశాలకు ప్రాధాన్యమివ్వాలి ఏయే అంశాలు, ప్రశ్నలు, భారశాతం కల్పించాలి అనే లక్ష్యాలకనుగుణంగా నికష తయారు చేస్తే ఆ నికష లక్షణం?

జ. ప్రణాళిక

73. నికషలో ఆచరనాత్మకత లక్షణం ఎలా ఉండాలి?

జ. నికష తక్కువ సమయంలో తక్కువ ఖర్చుతో పూర్తి చేయగలిగేలా ఉండాలి.

74. ప్రశ్నాపత్రం తయారీలో ప్రముఖమైన స్థానాన్ని పొందేది ?

జ. బ్లూప్రింట్

75. విద్యార్థుల సాధారణ సామర్థ్యాలను తెలుసుకోవడానికి ఉపయోగించే సాంఖ్యక శాస్త్ర సూత్రాలు?

జ. కేంద్రీయ ప్రవృత్తిమానాలు

76. విద్యార్థుల స్వభావం వారి విభజనలను తెలుసుకోవడానికి ఉపయోగించే సాంఖ్యక శాస్త్ర పద్ధతి ?

జ. చరశీలతామానం

77. విద్యా మాపనం అంటే?

జ. విద్యకు సంబంధించి మాత్రమే మాపనం చేసేది